# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 19, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు




## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం

### నేరేడుచర్ల సర్వతోముఖాభివృద్ధికి మంత్రి ఉత్తమ్ హామీ



2లో...





- అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు
- బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా ముమ్మర తనిఖీలు

# రేషన్ బియ్యం దందాపై నిఘా !

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో రేషన్‌బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఒక వైపు పోలీసు శాఖ, మరోవైపు విజిలెన్స్ అధికారులు నిఘా పెంచారు. రోజు రోజుకు రేషన్‌బియ్యం, అక్రమ రవాణా దందా పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సీరియస్‌గా ఉండడంతో అధికారులు నిఘా పెంచారు. దీంతో రేషన్ డీలర్‌లలో ఆందోళన ప్రారంభం అయ్యింది. కొన్ని మండలాల్లో రేషన్ డీలర్‌లే కార్డు హోల్డర్‌ల నుండి బియ్యం కొనుగోలు చేసుకుని దళారీలకు అమ్ముతున్నట్లు సమాచారం. కొందరు బియ్యం అక్రమ దందాకు తెర లేపడంతో ఆ నోటా, ఈ నోటా పడి బహిర్గతమైంది. ఈ దందాలో పాత్రదారులు, సూత్రదారులను గుర్తించిన అధికారులు నిఘా ఉంచి అందుకు బాధ్యులైన వారిపై అవసరమైతే పీడీయాక్ట్‌ను కూడా నమోదు చేసేందుకు సిద్దమవుతున్నారు.

2 లో..

# నేడే స్వామి వారి అగ్ని గుండాలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారు ఝామున స్వామి వారిని అశ్వ వాహనసేవలో భక్తులు దర్శించి తరించారు. కార్యక్రమాలలో భాగంగా ఉదయం గవ్యాంత మార్జనలు, సూర్యనమస్కారాలు, దీక్షాహోమము, రుద్రహోమము, బలిహరణ, సదస్యం వేదస్వస్తి, సరస్వతీ పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పములు, ఆంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ, తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం దీక్షా హోమములు, శ్రీ సూక్త హోమములు, బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద

2వ పేజీలో...







# మీరు పట్టభద్రులా....

- అర్హత ఉంటే నమోదు చేసుకోండి
- ఓటు ప్రాముఖ్యత ఎంతో ప్రాధాన్యత
- ఎమ్మెల్సీ ఓటులో భాగస్వాములు కండి
- మార్చి 14 వరకు ఆఖరిగడువు

నల్లగొండ, ప్రభాతవార్త, : మీరు పట్టభద్రులా అర్హత కలిగివున్నారా ఔను అయితే ఆలస్యం చేయకండి ఇప్పటికే మూడు దఫాలుగా ఓటు హక్కు నమోదుకు గడువును పొడిగించారు. తాజా సమాచారం మేరకు ఎమ్మెల్సీ ఓటులో భాగస్వాములు కావాలంటే తప్పనిసరిగా నమోదు చేసుకోండి ఓటు ప్రాముఖ్యత దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అధికార యంత్రాంగం ప్రకటన ప్రకారం మార్చి 14వ తేదీ వరకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి ఆఖరు గడువు విధించారు. 2020 నవంబర్ 1వ తేదీనాటికి డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులకు ఈ అవకాశం కల్పించారు.



2వ పేజీలో...

# రేషన్ బియ్యం దందాపై నిఘా !

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని పలు చోట్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసుకుని పక్క రాష్ట్రానికి సరఫరా చేస్తున్నట్లు సమాచారం. అక్రమ కొనుగోలు చేసుకుంటున్న రేషన్‌బియ్యాన్ని గుట్టల్లో, తోటల్లో, గ్రామాలకు వెలువల ఉన్న ప్రాంతాల్లో వాహనాలు తరలించి నిల్వ చేసి లారీల్లో తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు నిఘా ఉంచి ఈ నెల 15న సూర్యాపేటలో 30 టన్నుల రేషన్‌బియ్యాన్ని పట్టుకున్నారు. అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేశారు. రూ.12లక్షల విలువ చేసే 30 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని తరలిస్తున్న లారీని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సూర్యాపేట ఎస్పీ రాహూల్‌హెగ్డే పేర్కొన్నారు. సుమారు 20 టన్నుల రేషన్‌బియ్యాన్ని ఖమ్మం జిల్లా కూసుమంచి నుండి హైద్రాబాద్‌కు తీసుకెళ్తుండడంతో పట్టుకున్నారు. మరో వాహనంలో 10 టన్నుల రేషన్‌బియ్యం ఉండడంతో పట్టుకుని పోలీసు స్టేషన్‌ను తరలించారు. నిత్యావసర వస్తువుల వినియోగచట్టం చీటింగ్ చట్టం కింద సూర్యాపేట పోలీసులు అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేశారు. రేషన్‌బియ్యాన్ని పక్కదాని పట్టించేవారిపై గట్టి నిఘా ఉంచామని, అవసరమైతే పీడీయాక్ట్‌ను నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. కోదాడ మండలం నెమలిపురిలో ఈ నెల 17న 140 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అందుకు బాధ్యులైన వారిపై కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. తీగ లాగితే డొంక కదిలినట్టు రేషన్‌బియ్యం దందా కొనసాగుతున్న కేంద్రాన్ని గుర్తించిన పోలీసులు మరింత నిఘా పెట్టి అక్రమ బ్లాక్ మార్కెట్ తరలింపును అడ్డుకుంటున్నారు. గోధాముల నుండి దుకాణాల వరకు రేషన్ బియ్యం చేరవేసే లారీలకు అధికారులు జీపీఎస్‌ను ఏర్పాటు చేశారు. అయినప్పటికి కళ్ళు కప్పి బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమ బియ్యం దందా చేసేందుకు విభిన్న మార్గాలను వెతుక్కుంటున్నప్పటికి ఎక్కడ ఒక చోట దొరికిపోతున్నారు. గోధాములలోనే బియ్యాన్ని లోడ్ చేసిన అనంతరం మరింత నిఘా ఉంచి పరిశీలించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే పోలీసు, విజిలెన్స్ అధికారులు గోదాముల వద్ద కూడా నిఘా ఉంచుతున్నట్లు సమాచారం. కొందరు వ్యక్తులు ఈ దందాలో కీలకంగా వ్యవహరిస్తుండడంతో వారిపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఇక రేషన్ దుకాణాలను కూడా తనిఖీ చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతుంది. రోజుకో చోట రేషన్‌బియ్యం అక్రమ రవాణా చేస్తూ దొరికిపోతుండడంతో రెవెన్యూ సిబ్బంది సైతం రంగంలోకి దిగుతున్నారు. గత కొంతకాలంగా ఈ అక్రమ వ్యాపారం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. లాభసాటిగా ఉండడంతో ఇదే పనిగా పెట్టుకున్న అక్రమ వ్యాపారులు దందాను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సీరియస్‌గా తీసుకోవడంతో అవసరమైతే కేసులు పెట్టాలని ఆదేశించడంతో అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది ముమ్మర తనిఖీలు కొనసాగిస్తున్నారు. రేషన్ దుకాణాలలో ఈ మధ్యకాలంలో లావు బియ్యం ఇస్తుండడంతో వాడుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తీసుకున్న బియ్యాన్ని కొందరు బయట వ్యక్తులకు అమ్ముతుండడంతో అక్రమ బియ్యం వ్యాపారం రోజు రోజుకు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అధికారులు, పోలీసు శాఖ అక్రమ బియ్యం రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టింది.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆల యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలా దిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకు లు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గం

### నేరేడుచర్ల సర్వతోముఖాభివృద్ధికి మంత్రి ఉత్తమ్ హామీ

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రతే ్యక నిధులు కేటాయించాలని ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైద్రాబాద్‌లో పాలకవర ్గం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి నేరేడుచర్ల మున్సిపాల్టీ సర్వతోముఖాభివృద్ధికి పట్టణ పరిధిలో అన్ని రంగాలలో మౌలిక సదుపాయాలకు కావలసిన ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని, నూతనంగా ఏర్పడిన నేరేడుచర్ల మున్సిపాల్టీలోకావలసిన అన్నిహంగులు ఏర్పాటు చేయడానికి, సహాయ సహకారాలు అందించడానికి హామీ ఇచ్చినట్లు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, అమరవరపు లలితాభరత్, షేక్‌భాషా, నాయకులు కుంకు శ్రీనివాసరావు, వేమూరి నారాయణ, నక్క రమాదేవి, రాంబాబు, సైబాల్ తదితరులు



## సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి



**నడిగూడెం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

మండలంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైద్రాబాద్‌లో మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్, తదితరులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై విన్నవించారు. రహదారులు, త్రాగునీరు, సాగునీరు సమస్యలు పరిష్కరించాలని, ఎత్తిపోతల పథకాలు, సీసీ రోడ్లు, మురుగు కాలువలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించాలని విన్నవించారు. గతంలో మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి మండలాన్ని అభివృద్ధి చేసినందున ప్రస్తుతం నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. తప్పనిసరిగా నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి ఉత్తమ్ వారికి హామీ ఇచ్చారు.

## గురుకుల పాఠశాలను సందర్శించి కార్యదర్శి

### –విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నింపాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేటలోని ఇమామ్‌పేటలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆదివారం గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. విద్యార్థులలో మానసిక ధైర్యాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలతో మమేకమై ఆట పాటలతో ఆనందపరచాలన్నారు. పిల్లలతో పాటు సిబ్బంది కూడా ఆటపాటలతో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులకు అన్ని విషయాల్లో మానసిక ధైర్యాన్ని నింపాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మంచి సంబంధాలను కలిగి ఉండాలని ఏ సమస్యను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ చదువుపై ఆసక్తి పెరిగేలా పాఠశాలలో మంచి వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యార్థుల్లో



మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు సైకాలజిస్టులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో డా.అనిల్, డా.సరస్వతి, జ్యోతి, పద్మ, ఉమా మహేశ్వరి, సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి అనంతలక్ష్మి, ప్రశాంతి, నల్లగొండ రీజనల్ కో.ఆర్డినేటర్ అరుణకుమారి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేమలత, జూనియర్ లెక్చరర్‌లు హైమావతి, రమాకుమారి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# మీరు పట్టభద్రులా....

మెదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంతో పాటు చైతన్యం కలిగిన యువతీయువకులు ఓటుహక్కు నమోదులో తాత్సా ర్యం చేయకండా అప్రమత్తం కావాల్సి వుంది. ఈ మేరకు ఖమ్మం నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మొదటి ప్రాధానయత ఓటు ఆవశ్యకతను ప్రధానరాజకీయ పార్టీలు జాగ్రత్తలు తీసుకొంటూ ప్రస్తుతం జాబితాలో ఉన్న పేర్లను సేకరిస్తున్నారు. స్వపక్ష, విపక్ష పార్టీల నాయకత్వం పోటీపడుతు పట్టభద్రుల ఓటుహక్కు నమోదులో చైతన్య పరుస్తు ప్రధానంగా వివిధ కళాశాలల్లో ఇప్పటికే వారిని చైతన్యపరుస్తూ అప్రమత్తమయ్యారు. మొత్త మీద ఈ మూడు జిల్లాల పరిధిలో ఓటుహక్కు నమోదులో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇప్పటికే ముందంజలో ఉన్నట్లు సమాచారం. గడువు పొడిగించడంతో దీన్ని మరింతగా ఎక్కువ సంఖ్యలో నమోదు చేయడంతోపాటు, ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటన వెలువడనప్పటికీ ముందుగానే ఓటు సంఖ్యను పెంచడానికి కృషి చేస్తున్నారు.

# నేడే స్వామి వారి అగ్ని గుండాలు



మొదటి పేజీ తరువాయి

ఉత్సవాలలో మరింత పవిత్రమైన ఘట్టంగా భావించే స్వామి వారి అగ్నిగుండాలను నేడు నిర్వహించనున్నారు. ఇందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలను పోలీసులు చేపట్టారని ఆఆయ కార్యనిర్వహణ అధికారి అన్నారు. తెల్లవారుఝామున నిర్వహించే అగ్నిగుండాలను తిలకించి నిప్పులపై నడవడానికి అనేక మంది భక్తులు కొండపైకి చేరుకుంటున్నారు.



# క్రీడలు యువతలో ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

జుక్రీడా పోటీలు యువతలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి అన్నారు. పింగల్ అన్న సేవాదల్ ఆద్వర్యంలో బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ రగామంలో నిర్వహిస్తున్న రహీంఖాన్‌గూడెం ప్రీమియర్ లీగ్-7 క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టీ షర్టులను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా పోటీలు స్ఫూర్తిని నింపడంతో పాటు వారిలో ఐక్యమత్యాన్ని పెంపందించేందుకు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సిందిగారి బస్వయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, బిఆర్ఎస్‌వై మండల అధ యక్షులు ఎలుగల నరేందర్,



తుమ్మల నరసింహారెడ్డి, మంచాల ప్రభాకర్, ఎండి.అస్లాం, మంచాల నగేష్, ఎం.సత్యనారాయణ, సుమన్‌రెడ్డి, శశి, నరసింహా, కుమార్ తదితరులున్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.మహేందర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం చౌటుప్పలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు




సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాష్, సాతిరి మనోజ్, నాయకులు మాదగోని లింగస్వామి, నూనె రాము, జోగు విక్రమ్, బోయ నగేష్, లక్ష్మణ్, ఫరన్, శిరీష తదితరులున్నారు.

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

*కట్టంగూర్,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం ఆలయ ప్రధానార్చకులు శ్రీరామదుగు శ్రీనివాస్‌శర్మ చేతులమీదుగా కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఉదయం దర్గాహోమం, శ్రీలక్ష్మీ నారాయణ హోమం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ వంటి కార్య క్రమాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారి శ్రీరామ దుగు శ్రీనివాస్‌శర్మ, కొత్త శోభ, రెడ్డిపల్లి సైదమ్మసైదులు దంపతులు, బత్తిని



సత్తయ్య, చౌగోని వెంకటమ్మ, కొంపెల్లి మంగమ్మ, దోరెపల్లి పద్మలతోపాటు పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని తరించారు.

# చదువులమ్మ చెట్టు నీడలో...!

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1992 93 సంవత్సరం పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత తోటి మిత్రులను కలుసుకొని ఉబ్బితబ్బిబ్బయ్యారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమ బాల్య మిత్రులకు దూరమైన వారు ఒకరికొకరు ఎవరేమి చేస్తున్నారు. ఎక్కడుంటున్నారు. ప్రస్తుత కుటుంబాల పరిస్థితులను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత చిరునామాలను ఇచ్చిపుచ్చుకున్నారు. భవిష్యత్తులో తరచుగా కలుసుకోవాలని ఒకరికి ఒకర చేదోడువాదోడుగా ఉందామని నిర్ణయించుకున్నారు. ఆట పాటలతో రోజంతా సందడిగా గడిపారు. ఈ సందర్భంగా విద్యాభోదన చేసి తమ ఉన్నతికి కారణమైన నాటి గురువులు కుమారస్వామి, అమరేందర్‌రెడ్డి, బ్రహ్మచారిలను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ తమ ఉద్యోగ కాలంలో తాము విద్యార్థులకు ఇచ్చిన సలహాలు, సూచనలు పొంది జీవితంలో ఉన్నత స్థితిలోకి వచ్చిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తమ బాల్య మిత్రుడు మేడి యాదయ్య ఇటీవల మృతి చెందడంతో ఆకుటుంబానికి రూ. 50వేల చెక్కును అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కావలి శ్రీనివాస్, గోలి మల్లేష్, అంతటి శ్రీను, రాంబాబు, సాయికుమార్, భాస్కర్, వెంకటేష్, ఎల్లయ్య, శేఖర్, కృష్ణారెడ్డి, రాజు, గోపాల్, సునీత, పద్మ, నిర్మల, సులోచన, కస్తూరి, జంగమ్మ, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ రెడ్డికి నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

చెర్వుగట్టు దేవస్థాన మాజి డైరెక్టర్ మరుపాకల ప్రభాకర్ రెడ్డి తండ్రి మరుపాకల శంకర్ రెడ్డి ప్రథమ వర్థంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదదివార ం చెర్వుగట్టులో ఆయన పాల్గొని శంకర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట స్థానిక నాయకులు పసునూరి శ్రీనివాస్, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి,



పుల్లెంల మహేశ్, మాజి ఎంపిపి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి పరిధిలోని జానునాయక్ తండాకు చెందిన రమావత్ అశోక్(23) అనే యువరైతు వ్యవసాయం చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో శనివారం రాత్రి పురుగుల మందు తాగడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. మృతుని భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.



# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

## సందెల రాజేష్

*బీబీనగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఆద్వర్యంలో ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ధ్యక్షులు లోకదాసు పవన్, బొల్లెపల్లి దేవరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీమ్, రామమూర్తి, శేఖర్, ఇదిజోర్, దినేష్ తదితరులున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి


*కట్టంగూర్,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన గట్టిగొర్ల రేణుకయాదగిరి చిన్నారులను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వదించారు. ఆదివారం స్థానిక బిఎన్‌గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన చిన్నారుల నూతన వస్త్రాలంకరణ మహోత్స వంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ఆశీర్వ దించారు. ఆశీర్వదించిన వారిలో జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనరి ్సహ గౌడ్, శ్రీసాయిమణికంఠ దేవాలయం చైర్మన్ పోగుల నర్సి ంహ, శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, అంతటి శ్రీను, ఐతగోని సైదులు, గోగు బాలసైదులు, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య



**కట్టంగూర్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాం తాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ హైస్కూల్ లో ఐకాన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపును ఆయన పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహతో కలిసి ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేయడం అభినంద నీయమన్నారు. ఈకార్య క్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పున ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):



కోదాడ పట్టణంలో నిర్మిస్తున్న కోదండ రామాలయా పున ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కాంక్షిస్తూ నాగు బండి నళిని ఆధ్వర్యంలో గడపగడపకు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆదివారం నయా నగర్‌లో సీతారామ చంద్రస్వామి చిత్రపటాలను రథంపై ఊరేగిస్తూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ, మహిళలు కోలాటాలు, భోనాలతో ఊరేగింపు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. నయనగర్‌లో దేవరపల్లి మల్లేశ్వరి, నాగిరెడ్డి సహకారంతో 108 గడపలకు హనుమాన్ ఛాలీసా కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు, ఈదుల కృష్ణనయ్య, అన్నపూర్ణ, సౌమ్య, సుభద్ర, లక్ష్మీ, సంధ్యా, అనంతమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):



కోదాడ పట్టణ ప్రజలకు మెరుగైన పాలన అందించాలని, అందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తెలిపారు. ఆదివారం నూతనంగా కోదాడ మున్సిపాలిటీకి చైర్మన్‌గా ఎన్నికైన సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావులు హైదరాబాదులో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపించి రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌ను మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలవరం తండాలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

అనంతగిరి (ప్రభాతవార్త):



మండల పరిధిలోని పాలవరం తండాలో రూ.10లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేశారు. ఈ సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం అనంతగిరి ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు హటియానాయక్, నాయకులు బుర్రా పుల్లారెడ్డి, మట్టపల్లి రామకోటయ్య, జయరాం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న టియుడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):

ఫిబ్రవరి 20న తుంగతుర్తిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూయజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి, శంకర మంచి రవీందర్ శర్మ, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము, కోదాటి విక్రమరావులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టియుడబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీయుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ జర్నలిస్టులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 10వ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):



పదవ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని కోదాడ మండల నోడల్ అధికారి వస్కుల రామారావు, జిల్లా రిసోర్స్ పర్సన్, వ్యక్తిత్వ వికాస ట్రైనర్ చారుగుండ్ల రాజశేఖర్‌లు అన్నారు. ఆదివారం కోదాడ మైనార్టీ గురుకుల పాఠశాలలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. కాల నిర్ణయ పట్టిక ప్రకారం నిర్దేశించి సిలబస్ చదవాలన్నారు. భయం వీడితే విజయం మీదే అన్నారు. కఠిన మైనవి ఎక్కువ సార్లు సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయులు చాంద్ బీ పాల్గొన్నారు.




## నేటి నుండి ఇంటర్ హాల్‌టిక్కెట్స్ జారీ

నడిగూడెం,ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త) :

ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో నేటి నుండి హాల్ టిక్కెట్ జారీ చేయనున్నారు. ఈ మేరకు ఇంటర్‌బోర్డు అధికారులు హాల్ టిక్కెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలతో పాటు వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. నేడు ఎన్విరాన్‌మెంట్ విద్య పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షల నిర్వహణకు 1,521 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఒక రోజు ప్రథమ సంవత్సరం, మరుసటి రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి.

## వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

మునగాల (ప్రభాతవార్త):



మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా వృద్ధాశ్రమంలో చిలుకూరు మండలం బేతవోలు గ్రామస్తులు అక్కినపల్లి వీరచారి కుమారుడు సాయికుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగి శెట్టి సుధాకర్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు జయమ్మ, తడకమళ్ళ శ్రీనివాస్, రేకం నరేష్, రాందేని నరసింహారావు, దొంగరి నరసింహారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె ఐజేయు యూనియన్ జిల్లాఅధ్యక్షులు కోలా నాగేశ్వరరావు కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 20న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కె.విరాహత్ అలీ, ఐజెయు జాతీయ కార్యవర్గసభ్యులు కొంజే టి సత్య నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరవు తున్నట్లు తెలి పారు. జిల్లాలోని జర్నలిస్ట్‌ల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్ట్‌లకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నపత్రికలకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాలలో ఉన్న జర్నలిస్ట్‌లకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ పథకంలోని 6 గ్యారంటీలను జర్నలిస్ట్‌లకు వర్తింపజేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రతినిధులు ఎన్.నరేందర్, ధేనుమకొండ శేషరాజు, దేవరం రాంరెడ్డి, బసవోజు శ్రీనివాసచారి, పిల్లలమర్రి శ్రీనివాస్, కీత రామనాథం, జానీ, నాగుల్‌మీరా, ఇందిరాల రామకృష్ణ, ఆర్‌పి.గౌడ్, దేవరం వెంకటరెడ్డి, కోమరాజు అంజయ్య, రామకృష్ణలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**ఆత్మకూర్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు గడ్డివామికు నిప్పు అంటుకుని దగ్ధమైన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉప్పల శ్రీశైలం తన ఇంటిపక్కన గడ్డివాము ఏర్పాటు చేసుకోగా,ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డివాము పూర్తిగా కాలి పోయింది. ఈ ప్రమాదంలో దాదాపు 150 కట్టలకు పైగా కాలిపోయినట్లు బాధితుడు శ్రీశైలం తెలిపారు.



# విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడుతాయి

మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు చిగురు లాంటి కార్యక్రమం దోహదపడుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో యూత్ ఫర్ సేవా నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించిన చిగురు కార్యక్రమాన్ని పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి కళాశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ఉపయోగపడుతాయన్నారు. 24 ప్రభుత్వ పాఠశాలలు, పది అభ్యాసన కేంద్రాల నుండి 450 విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ ఎం.వి. గోనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం యూత్‌ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితం ట్యూషన్ (అబ్యాసిక) నిర్వహించి వారికి కావలసినటువంటి సౌకర్యాలు కల్పించి ఉచితంగా బ్యాగులు పుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రభుత్వ డిగ్రీ మహిళా కాలేజ్, ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు వాలంటీర్స్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ స్వరూప, సునీల్, మెగావత్ స్వామి, వెంకట్, తిరుపతి , సైదులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పాటల పోటీలు, సైన్స్ ఎక్సపరిమెంట్ 100 మీటర్ల సేవ్ రన్, గ్రూప్ డ్యాన్స్‌లన నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# లయన్స్ క్లబ్ సేవలను విస్తరిస్తాం,గట్టుపల్లి అశోక్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*




జిల్లాలోని 19లయన్స్ క్లబ్‌ల సహకారం సూచనలు అనుగుణంగా క్లబ్‌ల సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఇ రీజినల్ అధ్యక్షులు గట్టుపల్లి అశోక్‌రెడ్డి కవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని జిఎల్ గార్డెన్స్‌లో రీజినల్ మీట్ 6 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలోకి వచ్చే రోగుల కోసం ఆహారం మీల్స్ అండ్ ఎక్స్‌లెన్స్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా కవి తెలంగాణ ఉద్యమకారుడు జయరాజ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌లు క్యాన్సర్ నివారణ కోసం కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పేదవారికి ఉచిత రక్తం,ఆహారం, బడి పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందించుటలో లయన్స్‌క్లబ్‌ల సేవలు అభినందనీయమన్నారు. పిఎంజెఎఫ్ లయన్స్ జగిని భీమయ్య మాట్లాడుతూ మొదట 49 మందితో ప్రారంభమైన లయన్స్‌క్లబ్ నేడు 19 క్లబ్‌లుగా ఏర్పడి 1500 మంది సభ్యులతో కొనసాగుతూ నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలను చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు గవర్నర్ లయన్ తీగల మోహన్‌రావు, పూర్వపు రీజినల్ అధ్యక్షులు నేతి రఘుపతి, జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్, రీజినల్ సెక్రటరీ మిర్యాల యాదగిరి, హోస్ట్ క్లబ్ అధ్యక్షులు ఎల్.వి కుమార్, కార్యదర్శి నర్సిరెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, లయన్స్ కెవి ప్రసాద్, వై ప్రభాకర్‌రెడ్డి, వై మోహన్‌రెడ్డి, టి. శ్రీనివాస్, కోడె సతీష్, మందడి నర్సిరెడ్డి, రామకృష్ణ, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలు చేసిన లయన్స్ క్లబ్ నల్లగొండ, నల్లగొండ ఎలైట్, నల్లగొండ గోల్డ్, నల్లగొండ ఐకాన్, నల్లగొండ ఆదర్శ, కనగల్, నిడమనూర్, క్లబ్బులకు బహుమతులు అందజేశారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



నల్లగొండ మున్సిపాలిటీలోని ఓల్డ్‌సిటి హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. 25లక్షల విరాళం అందిస్తాను అని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 10లక్షల విరాళాన్ని మంత్రి తరపున మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ద్వారా ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఆలయంలో ప్రతిష్టాపన చేసిన 18 అడుగుల హనుమాన్ విగ్రహం కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ బైరగోని రాజాగౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మద్దిశ్రీను, మామిడి కార్తీక్, శేఖర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ పరీక్షలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి,డిఎస్‌పి

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



ప్రతిభా పరీక్షలను విద్యార్థు లందరూ సద్వినియోగం చేసుకోవాలని డిఎస్‌పి శివారంరెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా టాలెంట్ టెస్ట్ పరీక్షను నల్లగొండ పట్టణ కేంద్రంలో డిఎస్‌పి శివరాం రెడ్డి గౌతమ్ మోడల్ స్కూల్‌లో ప్రశ్న పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో నిర్వ హించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గుట్కా పాన్ మసాలాలకు దూరంగా ఉండాలని మంచి క్రమశిక్షణ భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, గౌతమి మోడల్ విద్యా సంస్థల చైర్మన్ రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, రాష్ట్ర గర్ల్స్ కమిటి సభ్యురాలు స్పందన, శిరీష, శ్రీధర్, కల్పన, రాధిక, అంజలి, బిందు, మాధవి, దేవి, రేణుకా పాల్గొన్నారు.

నల్లగొండ




# కేతేపల్లి మండలంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం

*కేతేపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలో రెండు రోజుల పాటు నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు దశల వారీగా సర్వే నిర్వహిస్తారు. కుటుంబానికి సంబంధించిన పెద్ద యొక్క పేరును నమోదు చేయడం జరుగుతుంది. అదేవిధంగా రాబోవు రెండు నెలలు వైద్య పరీక్షలు నిర్వహించటానికి కోసం వచ్చే వైద్యాధికారుల కోసం మ్యాపింగ్ తోడ్పడుతుందని తెలిపారు. ఈ నేషనల్ ఫ్యామిటీ హెల్త్ సర్వేలో భాగంగా గ్రామంలో ఆరోగ్య కుటుంబ వివరాలు నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. అర్చన, మాజీ ఉప సర్పంచ్ చందా అనురాధ, సూపర్వైజర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎఎన్ఎం జానకి, హెల్త్ అసిస్ట్ రుక్మరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ రవి కుమార్, ఐటి రాజేందర్‌రెడ్డి, లిస్టర్ ఉదయ్ కిరణ్, మ్యాపేర్ శ్రీకాంత్, ఏ. ఆదిలక్ష్మి, యం. చంద్రకళ, విజయరాణి, యం. సునీత, బి. శోభరాణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గుత్తా అమిత్‌రెడ్డి రూ. 11 లక్షల విరాళం

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణం పాతబస్తీలో గల హనుమాన్ నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి నల్లగొండలోని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన్ను కలిసిన ఆలయ కమిటి సభ్యులకు రూ.11లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్‌గా గుత్తా అమిత్‌రెడ్డి తన తాతపేరు మీద ఏర్పాటు చేసిన గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులు గెలుచుకుంటున్నామన్నారు. బడికి, గుడికి, విద్యా, వైద్యానికి, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఇలా తనకు తోచిన ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ ఇస్తున్నామన్నారు. మహిళా సాదికారతకు పెద్దపీట వేస్తూ టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు చేసి ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తున్న ఆడపడుచులకు ఇటీవల ఉచితంగా కుట్టుమిషన్లు, బ్యూటీషియన్ కిట్లు అందజేసినట్లు తెలిపారు. తాజాగా నల్లగొండ పాతబస్తీలో అభయాంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి రూ. 11లక్షల భారీ విరాళాన్ని ప్రకటించిన గుత్తా అమిత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు కలగాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆ భగవంతుడు వారికి తోడ్పాటు అందించాలని కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకుంటారు

ఆలేరు ప్రభాతవార్త:

విద్యార్థులు అంకిత భావం క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకుంటారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు దాసి శంకర్, విఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని విఆర్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని, దాన్ని పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉపయోగించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. జిల్లా స్థాయిలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇగ్బాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మండల




అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కంతి విక్రమ్, సభ్యులు కాముని ప్రణయ్, సంగి కృష్ణ, ప్రదీప్‌కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ రచ్చ దయానందం ప్రాంగణంలో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో అంతరాలను పెంచి పోషించేలా వివిధ రకాల పాఠశాల ఏర్పాటు చేస్తూ ప్రైవేట్ విద్యా రంగానికి ఊతం ఇచ్చేలా వ్యవహరిస్తున్నాయని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ మొదటి నుండి ఉపాధ్యాయ సమస్యల పట్ల నికచ్చిగా పోరాడుతుందని, నేడు ఉపాధ్యాయులు పొందుతున్న అనేక సౌకర్యాలు టీఎస్ యుటిఎఫ్ పోరాటాల ఫలితమేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో ముందుగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు వారాల యాదగిరి ఎస్‌టిఎఫ్ఐ జెండా ఆవిష్కరించగా మరొక సీనియర్ నాయకులు దడిపెల్లి వెంకన్న టీఎస్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు




నాగటి నారాయణ, ఎంఏకే దత్, రచ్చ దయానందం చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మిరియాల దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు, జి.నాగమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్ రెడ్డి, ముక్కెర్ల యాదయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ్ యాత్రకు బయలుదేరిన రాజాపేట మండల వాసులు

రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్య రామ్ యాత్రకు ఆదివారం రాజాపేట మండలం నుండి పలువురు భక్తులు బయలుదేరారు. ప్రత్యేక అనుమతితో 18 మంది భక్తులకు అవకాశం దకడంతో తమ అదృష్టంగా భావించి సంతోషంతో రాజాపేట నుండి బయలుదేరగా బీజేపీ, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, నాయకులు, రామ భక్తులు వెంట ఉండి ప్రత్యేక వాహనంలో వారిని అయోధ్యకు సాగనంపారు. బాల రాముని దర్శనం చేసుకునేందుకు వెళుతున్నందుకు తమకెంతో ఆనందంగా ఉందని, తక్కువ కాలంలోనే తమకు రామ్ లల్లా దర్శనం కావడం జన్మ ధన్యమని చెప్పారు. రాజాపేట మండల కేంద్రంలో కాషాయ జెండాలు ధరించి ప్రత్యేక ప్రదర్శన ప్రధాన వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీజేపీ



పార్టీ అధ్యక్షులు కాయతి బాల్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ దామెదర్, ఇతర రామ భక్తులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా మహాపడిపూజ కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



ఆదివారం వంకమామిడి గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ సుర్విశివ స్వామి ఇంట్లో నిర్వహించారు. సూరి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మరి నరసింహారెడ్డి, ధర్మారెడ్డి, పల్లి సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి, వంకమామిడి మాజీ సర్పంచ్, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గంగాదేవి సాయినాద్ అన్నారు. ఆదివారం ఉదయం పరీక్ష ప్రశ్నా పత్రాలను ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సుద్దగోని పరమేశ్వర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీలకంఠం శివ, నందు, శశిధర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు నగర పురపాలక సంఘం 8వ వార్డుకు చెందిన టీపీసీసీ ఓబిసి మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం కుమారుడు ప్రశాంత్, మనుమడు జాశ్వంత్‌ను ఆదివారం ఆలేరు షెడ్యూల్లో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని నివాసంలో జశ్వంత్ ఎత్తుకొని ఆశీర్వదించారు. అనంతరం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తోట మల్లయ్యకు ఇటీవల బైపాస్ సర్జరీ కావడంతో ఈ విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాని పరామర్శించారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, వెంకట స్వామి, పిక్క శ్రీనివాస్, జెట్టా సిద్ధులు, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, కర్రే అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మానవత్వానికి ప్రతీక

ఆలేరు ప్రభాతవార్త:




ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి చాలా మంది రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని రాఘవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక అర్పిత నర్సింగ్ హోమ్ ఆవరణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 39 మంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం రక్తం అవసరమయ్యే బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు జితేందర్, నర్సింహా, రాజు, మొరిగాడి ఉపేందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన గంధమల్ల గ్రామ శాఖ అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్‌ను తుర్కపల్లి మండలం గంధమల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్, నాయకులు బొత్త రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన



ఎంపిటిసిలు అంబటి రాము, మండల బ్లాక్, కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్,నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,గుండెబోయిన కోటేష్ యాదవ్,తదితరులు ఉన్నారు.

**త్రిపురారం,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.20 లక్షల 15వేలు ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని ఈ భవన నిర్మాణం పూర్తయితే దాని పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. పేదలకు మెరుగైన,నాణ్యమైన ఉచిత ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా నిర్మిస్తున్న ఈ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,

## అస్మిత మృతితో గ్రామంలో విషాధ ఛాయలు

**మోతె,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరుగు అస్మిత(15) శనివారం హైద్రాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విదితమే. అస్మిత స్వగ్రామం మండల పరిధిలోని బురకచర్ల గ్రామానికి చెందిన ఇరుగు ఆనంద్,జ్యోతిల కుమార్తె. కాగా తండ్రి చనిపోవడంతో ఉపాధికోసం హైద్రాబాద్ వెళ్లారు.అదే పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి ఈ నెల 10న ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విదితమే.వైష్ణవి తన రూంమెంట్ కావడంతో పాటు, విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా ఉండేందుకు గురుకుల యాజమాన్యం నాలుగు రోజులు సెలవు ఇవ్వడంతో అస్మిత హైద్రాబాద్‌లో ఉంటున్న తల్లివద్దకు వెళ్లింది.సెలవులు ముగియడంతో తల్లి పాఠశాలకు వెళ్లాలని కూతురికి తెలిపింది.తల్లి పనికి వెళ్లి వచ్చే సరికి అస్మిత గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని స్వగ్రామం బురకచర్లకు ఆదివారం తీసుకురాగా, సిఐ రామకృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.కాగా అస్మిత మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆత్మకూరు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
మండలంలోని ఏపూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆశాఖ్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వందేమాతరంతో ప్రారంభించారు.తమతోపాటు పదవతరగతి వరకు చదువుకుని మరణించిన విద్యార్థులకు సంతాపం తెలిపారు.అనంతరం వారు తాము చదువుకున్న రోజులను,జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి సందేశం ఇస్తూ ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకటయ్య,వీరారెడ్డి,వెంకట రాంరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్‌చారి, దయాకర్‌రావు, సైదులు, విద్యార్థులు ఎరుకల సైదులు,జలగం సతీష్, నాగరాజు, మహేష్, శివ, ఉపేందర్,విద్యార్థినిలు మౌనిక,సరస్వతి, శ్రీలత, అనిత, సరిత,సంధ్య,పావని, పాల్గొన్నారు.

## ఈనెల 20న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - ధూప దీప నైవేద్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ



**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**
ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమరి ్పంచడానికి ఈనెల 20న నిర్వహిస్తున్న ఛలో సెక్రటేరియట్ హైద్రాబాద్ కార్య క్రమానికి వేలాదిగా దూప దీప నైవేద్య అర్చకులు తరలిరావాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణికుమారశర్మ కోరారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6,500 మంది దూప దీప నైవేద్య అర్చకులు గ్రామీణప్రాంత దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్నారని చాలీచాలని గౌరవ వేతనంతో కుటుంబ జీవనం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రతినెల ఇచ్చే గౌరవ వేతనం సకాలంలతో రాక నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల దేవాలయాలలో నిత్యపూజలు చేయడానికి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుమారు 7నెలల నుండి నూతనంగా రాష్ట్రవ్యాప్తంగా నియమించబడిన గ్రామీణ ప్రాంత దేవాలయాలు 3,000ల మంది అర ్చకులకు ఇప్పటి వరకు వేతనాలు రాలేదని తెలిపారు. కనీస వేతనం, ఉద్యోగభద్రత, 7నెలల పెండింగ్ వేతనాలు సాధించు

## నక్కగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

**చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**
మండలపరిధిలోని నక్కగూడెం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలుభక్తి శ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వంలో పాల్గొన్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్రోక్తంగా ప్రత్యేక పూజలు జరిపారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వంలో భాగంగా శ్రీనాభిశిల, శ్రీజగదాంబిక, శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్, ఆంజనేయ, జీవధ్వజఆలయ శిఖర, ముత్యాలపరమేశ్వరి, ప్రాణ ప్రతిష్ట మహోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్య క్రమం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో పెద్ద ఎత్తున గ్రామప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు చింతలపాలెంలో విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

**చింతలపాలెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**
నేడు మండలకేంద్రమైన చింతలపాలెంలో శ్రీఉమామ హేశ్వరస్వామి, శ్రీమది ్వరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, మడియాల మాచుదేవయ్యస్వామివార్ల విగ్రహ,ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్స వాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకుగాను దేవాలయ కమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో స్థానికులు, అర్చకులు, పురోహితులు, పూజారులు శాస్రోక్తంగా ప్రత్యేక పూజలు భక్తి శ్రద్దలతో జరిపారు. ఈ విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయకమిటి, గ్రామప్రజలు,పెద్దలు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున బొడ్రాయి, విగ్రహ ప్రతిష్ట మహోత్స వ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి దేవ దేవుళ్ల ఆశీస్సు లు పొందగలరని ఆలయ కమిటి సభ్యులు కోరారు.




## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మోతె,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులతో ఆదివారం మండల కేంద్రంతోపాటు తుమ్మడపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన మండల నాయకులు

**నూతనకల్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జూకూరి సైదులును మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి2 పన్నాల రమ మల్లారెడ్డి,కోఆప్షన్ నెంబర్ జాకీర్,గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపెల్లి అంజయ్య, మొగుళ్ల వెంకన్న, రాజ బహదూర్‌రెడ్డి, ముత్యం ప్రసాద్, వ్యాస చంద్రశేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**పెన్‌పహాడ్,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతారం గ్రామానికి చెందిన మల్గిరెడ్డి రాంరెడ్డి సూర్యాపేటకు చెందిన దుర్గయ్య టివిఎస్ వాహనంపై సూర్యాపేట వైపునకు వెళుతుండగా, సూర్యాపేటనుండి గరిడేపల్లి మండలంలోని పరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సైదులు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తున్న క్రమంలో ఎదురెదురుగా గ్రామ శివారులో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా,. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని 108వాహనం ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

### ...బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు

**దేవరకొండ ,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఓ పేద యువకునికి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన సలీం అనే వ్యక్తి నెల రోజుల క్రితం చింతపల్లి నుండి దేవరకొండకు వస్తుండగా, ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లాడు. హైద్రాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. చికిత్సకు 15 లక్షల వరకు ఖర్చు కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న కుంటుంబం హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించగా, తమవంతుగా చికిత్స నిమిత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డి,ఏలె రిషి ఉన్నారు.



# పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

### ...డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు

**చందంపేట,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పంపిణి వ్యవస్థ(పిడిఎస్) బియ్యాన్ని దళారులు వినియోగదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకునేవారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని, వారి వాహనాలు కూడా తిరిగి ఇవ్వకుండా చర్యలు ఉంటాయని నల్లగొండ పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గత వారం రోజులుగా నల్లగొండ జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నకిరేకల్, దామరచర్ల, దేవరకొండ ప్రాంతాలలో సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టీం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేస్తున్నారు. అందులోభాగంగా దేవరకొండ ప్రాంతంలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుజామున చందంపేట మండలం గుంటిపల్లి శివారులో జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టీం అనుమానాస్పదంగా వెళుతున్న మహింద్రా బొలెరో వాహనాన్ని వెంబడించి ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి వెంటనే వాహనాన్ని పోలీస్



స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. దేవరకొండ, మల్లెపల్లి, చందంపేట, నేరెడుగొమ్ము ,డిండి మండలాల పరిధిలో ఎవరైనా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారి వివరాలను దేవరకొండ పౌరసరఫరాల డిప్యూటి తహసీల్దార్‌కు ఏ సమయంలో నైనా 9848849126కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ దాడులలో దేవరకొండ, మిర్యాలగూడ, నల్లగొండ, పెద్దవూర, నాంపల్లి, డిటిసిఎస్‌లు హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, ఎండి జావేద్, లింగస్వామి, ఎండి ముక్తార్, హబీబ్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

**పెద్దవూర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



మండలంలోని తుంగతుర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ స్వయంభు పార్వతీ సమేత సోమేశ్వర స్వామి జాతరలో భాగంగా ఆం ధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుషుల కబడ్డీ పోటీలు శనివారం ఫ్లడ్‌లైట్ వెల్తురులో అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సిరసనగండ్ల లక్ష్మీనర్సింహ్మారావు, గుంటుక పెద్ద సైదిరెడ్డి, ప్రదీప్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రొప్రైటర్ ప్రదీప్‌కుమార్, క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలకతీతంగా జాతరలు, పండుగలు ప్రశాంత వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అంది స్తామని అన్నారు. అనంతరం ప్రదీప్‌కుమార్ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1300మందికి అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివసాయి యూత్‌గుంటుక సైదిరెడ్డి, దుగ్యాల శంకర్, ఇరుమాది వెంకట్‌రెడ్డి, ఇరుమాది శ్రీనివాస్‌రెడ్డి, రావుల వేణు,

# లక్ష్మమ్మ కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత

**తుంగతుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రామడుగు భాస్కరాచారి వారి మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ స్తూ చిత్రప నికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 50కేజీల బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, అక్కినపల్లి నరేష్, అక్కనపల్లి రాములు, ఎస్‌కె.హుస్సేన్, షేక్ మస్తాన్, రజింత్, దేవరపు రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్ పంపిణీ చేసిన బుసిరెడ్డి

**పెద్దవూర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలం, పాల్తితండా గ్రామ యువకులు క్రికెట్ కిట్ కావాలని బుసిరెడ్డి ఫౌండేషన్ వారిని సంప్రదించగానే తక్షణమే స్పందించి బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు క్రికెట్ కిట్‌ను తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు అశోక్, దత్తు, భరత్, మురళి, వంశీ, హేమలాల్, లక్ష్మణ్, సాయి, కృష్ణ, కుమార్, సాయికుమార్, అరవింద్, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు.



# దైవచింతనతో మానసిక ప్రశాంతత

### .....మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు , దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం గగిళ్లపురం గ్రామంలో శ్రీ మహాగణపతి, నవగ్రహ, కనకదుర్గ, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కెతావత్ శంకర్ నాయక్, మాధవరం జనార్ధన్‌రావు, రాఘవాచారి, మాజి సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, వడత్య బాలు, బుయ్య మహేష్, బిజిలి సుధాకర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు,18ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలోని తీపి జ్ఞాపకాలను, విషయాలను నెమరువేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరి కొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యా యులకు పూల బొకెలు అందజేసి శాలువాలతో సత్కరించి మెమొంటోలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ అంజి, పోలగోని భాస్కర్, శాంతి కుమార్, పందుల రాజేష్, నేరటి మల్లేష్, పందుల రాజు, పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి సుదర్శన హోమము

### కచేరి బృందంచే సంకీర్తన ధ్యాన కచేరి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని స్వయంభువు గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆదివారం రోహిణ నక్షత్రంను పురస్కరించుకుని స్వామి వారి దివ్య సుదర్శన హోమము అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాలనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. హైద్రాబాదుకు చెందిన శివ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి కచేరి బృందం చే ఉదయం 9 గంల నుండి 11 గంల వరకు స్వామి వారి నామ సంకీర్తనాధ్యాన, కచేరి నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిపించారు.

# మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ లలిత భరత్

<u>*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో నేరేడుచర్ల మున్సిపాల్టీ 9వ వార్డు కౌన్సిలర్ బానోతు లలిత భరత్‌ఆదివారం హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బానోతు లలిత భరత్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ బాషా, నాయకులు కుంకు శ్రీనివాస్, వేమూరి నారాయణ, నక్క రమాదేవి, రాంబాబు, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.



# విప్‌ను దిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సస్పెండ్

## - బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు

<u>*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం, నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ జారీచేసిన విప్‌ను ధిక్కరించిన కౌన్సిలర్లను పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు తెలిపారు. ఆదివారం స్థానికవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నవారికే పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిన కౌన్సిలర్లు షేక్ బాష, అలక సరిత, బాణోతు లలిత, వేమూరి నాగమణి, కుంకు సులోచనలను మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకుపార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మండల బిఆర్ఎస్‌ప్రధాన కార ్యదర్శి తెల్లబోయిన లింగయ ్య, బిఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచి ్చరెడ్డి, శ్రీనునాయక్, బాలునాయక్, హేమ్లనాయక్, శంకర్‌నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ నీటిని విడుదలచేసి సాగు, త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి

## మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు

<u>*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

సాగర్ ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేసి సాగు, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏరా ్ప టుచేసిన విలేకరుల సవ ూవేశ ంలో మాట్లాడారు. ప్రస్తుత ఆయక ట్టులో యాసంగి పంటలు సాగుచేసి ఎండిపో తున్న వరిపంటను రక్షించాలని కోరారు. సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే గ్రామాలలో త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రానున్న కాలంలో నీటి ఎద్దడి మరింత తీవ్రత అయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ డ్యాంలో డెడ్ స్టోరేజీలో నీరు ఉన్న సమయంలోకూడా యాసంగి పంటకు విడతలవారీగా నీటిని విడుదల చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్నందున సాగర్ నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నందున గతంలో విడుదల చేసిన విధంగానే సాగర్ నీటిని విడుదల చేసి గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులను నింపాలన్నారు. వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ లో వోల్టేజిగా సరఫరా కావడం, దీనికితోడు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో మోటార్లు కాలిపోయి రైతులు కష్టాలు పడుతున్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున వారితో మాట్లాడి ఆల్‌మట్టి డ్యాంనుండి దిగువకు నీటిని విడుదల చేయించి అన్నదాతలకు అండగా నిలవ ాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతుబ ంధు మొత్తం విడుదల చేయాలని కోరారు. వ్యవ సాయాధికారులతో సర్వే చేయించి ఎండిపోయిన వరిప ంటకు నష్టపరిహారం చెలి ్లంచాలని, సాగులో ఉన్న వరిప ంటకు నీరు విడుదల చేసి రక్షించాలని డిమాండ్ చేశారు. సాగు, తాగునీరు విడుదల చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మండల, పట ్టణ ప్రధాన కార్యదర్శులు చిత్తలూరు పెదసైదులు, తెల్లబోయిన లింగయ ్య, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచి ్చరెడ్డి, శ్రీనునాయక్, బాలునాయక్, హేమ్లనాయక్, శంకర్‌నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# బంజారా సేవాసంఘం ఆధ్వర్యంలో ఎస్ఐకు సన్మానం

<u>*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

నేరేడుచర్ల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌నాయక్‌ను ఆదివారం ఆల్ ఇండియా బంజార సేవాసంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవాసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమావత్ నరినాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ బానోతు బాలునాయక్, నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడ ్య శ్రీనునాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మాలోతు శంకర్‌నాయక్, గిరిజన శక్తి కార్యదర్శి ధీరావత్ శివనాయక్, హేమ్లానాయక్, రమావత్ కోటి, సందీప్, బానోతు నాగు, మాళోతు నాగు, వాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.






# వైభవంగా మహాసౌరయాగ మహోత్సవం

<u>*మేళ్లచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం త్రిచ మహాసౌరఅరుణ ద్వాదశావరణపూర్వక మహాసౌరయాగ మహోత్సవ కార్యక్రమాలు, హోమములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, సూర్యనమస్కారములు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సాయిగోపాలశర్మ, సాయిశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృషమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెన్స్ఆఫ్ హానర్ అవార్డ్ అందుకున్న డాక్టర్ హరికృష్ణగౌడ్

<u>*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ తండు హరికృష్ణగౌడ్ పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ గౌడ్ మాట్ ్లడుతూ తాను రచించిన ఎవాల్యుయేటింగ్ ఫ్యాక్టర్స్ఎఫెక్టింగ్ యూజ్ ఆఫ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ఎక్విప్‌మెంట్ ్స అనే పుస్తకానికిగాను ప్రశాస్ పబ్లికేషన్ హైద్రాబాద్ నుండి పెన్ ్స ఆఫ్ హానర్ అవార్ ్డ పొందినట్లు తెలిపారు. ఈ పుస్తకంలో డయాగ ్నస్టిక్స్ సంబంధించిన పరికరాలు, వాటి యొక్క పనితీరు, ల్యాబ్ మిషనరీ క్వాలిటి కంట్రోల్స్ ద్వారా రక్త పరీక్షల్లో వచ్చే కచ్చితత్వం గురించి క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. మెడిసిన్ విద్యార్థులకు ఈ పుస్తకం బాగా ఉపయోగపడుతుందన్నారు. త ్వరలో ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో రిలీజ్ చేస్తానన ్నరు. హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మోక్ష గార్డెన్స్‌నందు ఆదివారం ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పలువురు పబ్ ్లిషర్స్, డాక్టర్లు, ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్స్‌లర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

<u>*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*</u>

ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు గొంగళ్ల సంజీవరెడ్డి 95వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. గురవయ్యగౌడ్ మాట్లాడుతూ నిరాడంబరత, కార్యసాధన, విలువలతో కూడిన రాజకీయం, దేశ కార్మిక నేతగా ఎదిగిన సంజీవరెడి ్డ నేటి నాయకులకు, యువతకు ఆదర్శంగా ఉన్నారన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్మికుల సమస్యలుపరిష్కరించడంలో ఐఎన్‌టియ ుసిఎప్పుడు ముందుంట ుందన్నారు. రాము, జానయ్య, సావిత్రి, వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటమ్మ, లలిత, నాగరాజు, ప్రసాద్, వీరయ్య, సీతారాము లు, శ్రీను, కోటేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్యలు కోరారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బకాల్‌వాడ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్‌టెస్ట్ ప్రశ్నపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థులను చైతన్యపర్చేలా ప్రతి ఏటా వార్షిక పరీక్షలు నిర్వహించడం పట్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులకు అభినందనలు తెలిపారు. వార్షిక పరీక్షల పట్ల భయం వీడేలా ఎస్ఎఫ్ఐ ప్రతి ఏడాది నిర్వహిస్తున్న మోడల్ టెస్ట్‌లకు హాజరైన విద్యార్థులకు తమ ప్రతిభ బేరీజు వేసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 1500మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కెవిఎన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, యుటిఎఫ్ బాధ్యులు శ్రీనివాసచారి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్, వదూద్, సుమన్, ప్రసన్న, నగపుష్పా, అఖిల్, అనిల్, సాయి, సమీర్, రవి, జగదీష్, యశ్వంత్, రాఖీ తదితరులు పాల్గొన్నారు. వాడపల్లిలో..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్‌టెస్ట్ ప్రశ్నపత్రాలను ఆదివారం వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు ముందుగా ఎస్ఎఫ్ఐ మోడల్‌టెస్ట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, శ్రీనునాయక్, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, బాలు, చంద్రశేఖర్, సత్యనారాయణ, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.






# శాంతిభద్రతలు పరిరక్షించాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ నియోజకవర్గంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కోరారు. మిర్యాలగూడ డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌రాజును ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై నిఘాతో పాటు గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నారు. గంజాయి సరఫరా అమ్మకాల వెనుక ఎంతటి వారున్న ఉపేక్షించవద్దన్నారు. పోలీస్ చర్యలపై రాజకీయ ప్రలోభాలు ఉండబోవని పోలీసులకు పూర్తిగా సహకరిస్తామన్నారు. డిఎస్పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ ఉద్యోగ సిబ్బంది సహకారంతో పటిష్ట బందోబస్తు రక్షణ చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖరెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, సిద్దునాయక్, ఇంద్రకుమార్, వెంకటేష్‌గౌడ్‌లున్నారు.

# ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నందిపాడ్(మిర్యాలగూడ,రూరల్),ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

ఉచిత వైద్య సేవల శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని నందిపాడ్‌లో స్టార్ హాస్పిటల్ హైద్రాబాద్ వారిచే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం భారంగా మారిన పరిస్థితిలో స్టార్ అసుపత్రి వైద్యులు నేరుగా గ్రామాలకు వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. పేదలు, రోగులు వైద్య సేవలు అందిపుచ్చుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని కోరారు. కార్పొరేట్ వైద్య సంస్థలు మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లు, ప్రబలుతున్న రోగాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, వార్డు ఇంచార్జి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు(కోటి), దుర్గా, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)



దీర్ఘకాలిక వ్యాధుల పట్ల రోగులు అప్రమత్తంగా ఉండాలని జనవిజ్ఞానవేదిక ప్రతినిధులు రమణారెడ్డి, అమరయ్యలు పేర్కొన్నారు. ఆదివారం జెవివి మిర్యాలగూడ కమిటీ ఆధ్వర్యంలో ఫిట్స్, పక్షవాతం, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ, కోమలి, దాతలు డాక్టర్ రాజు, డాక్టర్ చక్రవర్తి, వాలంటీర్లు బిబి రంగారెడ్డి, అక్కయ్యబాబు, నక్క శ్రీనివాస్, శోభ, వేదశ్రీ, వెంకటేశ్వర్లు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మై హోం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మఠంపల్లి ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

మై హోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో మండలంలోని చౌటపలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మై హోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ కార్య క్రమాల్లో భాగంగా ప్రతి ఏటా పరిశ్రమ పరిధిలోని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు కృషి చేస్తునా న్నమని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో అధిక రక్తపోటు, మధుమేహం, గుండె, మూత్రపిండాలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వివిధ రకాల వ్యాధులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 650 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు డాక్టర్లు తెలిపారు. వైద్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు అశోక్‌కుమార్ ఎండి, జనరల్ మెడిసిన్, డాక్టర్ సౌజన్య, గైనకాలజిస్ట్, డాక్టర్ పార్థు, పిడియాట్రిక్, పరిశ్రమ వైద్యాధికారి డాక్టర్ సాయికిరణ్, పరిశ్రమ అధికారులు, సంస్థ అడ్వయిజర్ జగనా న్ధరావు, ఏజిఎం శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ శ్రీను, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపిటిసి సైదారాణి, వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ కృ ష్ణవేణి నరేష్, మాజీ జడ్‌పిటిసి సింగారపు అరుణ సైదులు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాల విద్యార్థినిల మృతి విచారకరం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో విదా ర్థినిలు మృతి చెందటం విచారకరమని బిఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ గత రెండు వారాల్లో సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో నలుగురు విదా ్యర్థులు మృతి చెందారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారని ఒక్కసారి వసతిగృహాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కో రారు. విద్యార్థుల మృతిపట్ల వసతిగృహాల సిబ్బంది ఆందోళన చెందుతున్నారన్నారు. విద్యార్థులు మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే మేధావులు, ప్రజాసంఘాలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు మృతి చెందటం పట్ల తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, అమరవరపు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



## మంచాల వారి వివాహానికి పలువురు హాజరు

రాజాపేట (ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ నాయకులు, వ్యాపారవేత్త మంచాల భద్రయ్య కవిత దపంతుల చిన్న కుమారుడు మంచాల ప్రణయ్ సుస్మితల వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. ఆదివారం పటాన్ చెరువు వంకర్ పల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడులకు బంధువులు, కులస్తులు, కుటుంబ పెద్దలు, నాయకులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నాగారం ప్రభాతవార్త:




నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా గోద దాటి సైదులు ఎన్నికైనట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యల్మకంటి సోమయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన లింగస్వామి, కారుపోతుల నరేష్, కార్యదర్శిగా కొడారి నరేష్, సహాయ కార్యదర్శిగా బొట్టు మధు, కోశాధికారిగా కొండ నరేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వంగూరు కుమార్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా అధ్యక్షులు చేవిటి వెంకన్నకి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబుకి, కాంగ్రెస్ పార్టీ జిలాలన నాయకులు చింతారెడ్డి రోజగోపాల్ రెడ్డికి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేష్‌కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగయ్యకి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## యాదగిరిగుట్ట డిపో నుండి జాతరకు తరలిన 60 బస్సులు

రాజాపేట ప్రభాతవార్త:



మేడారం జాతర 2024 తెలంగాణ రాష్ట్ర మహాకుంభమేళా మన మేడారం మహా జాతర మొదలవుతున్న సందర్భంగా ఆదివారం నుండి 26వ తేదీ సోమవారం వరకు 9 రోజుల పాటు మహా వైభోగంగా జరుగుతున్నందున మేడారం జాతరకు యా దగిరిగుట్ట డిపో నుండి 60 బస్సులు, 160 మంది ఉద్యోగులు మేడారం జాతర స్పెషల్ డ్యూటీ కొరకు వెళ్లుచున్నారని డిపో మేనేజర్ బి.శ్రీనివాస్ తెలిపారు. కావున 18వ తేదీ నుండి 26వ తేదీ వరకు 9 రోజుల పాటు డిపోలో మిగిలిన 30 బస్సులు మ్రామే అందుబాటులో ఉంటాయని, కావున విద్యార్థుల, శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థమైన వచ్చే భక్తులు, పరిసర గ్రామ ప్రజలు ఈ వారం రోజుల పాటు తమ సహాయ సహకారాలను అందించాలని డిఎం శ్రీనివాస్ తెలిపారు.

## గ్రంథాలయ అభివృద్ధికి ప్రణాళిక

మోత్కూర్ ప్రభాతవార్త:



మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంథాలయం అభివృద్ధి గురించి చర్చించుటకు గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వమించారు. ఈ సమావేశంలో గ్రంథాలయం అభివృద్ధి కొరకు నిధుల సమీకరణ, పోటీ పరీక్షల నిమిత్తం కావలసిన పుస్తకాల సేకరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో బరిగెల రాజు, ఎండి.హబీబ్, పబ్బు కంట్లం, ముప్పిడి అశోక్, ముక్కంల అశోక్, పి.హరికృష్ణ, కె.స్వరాజ్, జి.ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఓఈ మొదటి ఎంట్రన్స్ బెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ

అడ్డగూడూరు, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన గూడేపు సిరి ఆదివారం విడుదలైన సీఓఈ సెట్ మొదటి దశ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నిసాబెగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కొన్ని కళాశాలలను సెంటర్ ఆఫ్ కన్నెలెన్సీ (సీఓఈ)గా మార్చి ఇంటర్ విద్యాబోధన చేస్తారని వివరించారు. ఈనెల 25న రెండవ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. రెండవ దశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీట్లు కేటాయిస్తారని అన్నారు.

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజయ్య

అడ్డగూడూరు ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి అంజయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం అధ్యక్షుడు కొలిపాక మధు నియామక పత్రం అందజేశారు.

# తుంగతుర్తి




## మృతుని కుటుంబానికి చామల ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్‌లోని సాయినగర్ కాంగ్రెస్ యువజన నాయకుడు మూల నరసింహ తండ్రి మూల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారపోతుల వెంకన్న గౌడ్, మైనార్టీ జల్లా నాయకులు సమీరుద్దీన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంతం నరేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యుగంధర్, సీనియర్ నాయకులు అంజయ్య, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మయ్య ఔదార్యం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ఊర యాదయ్య సోమక్క దంపతుల కుమార్తె పెళ్ళి సందర్భంగా ఆదివారం పెళ్లి కూతురుకు తలంబ్రాల చీరను కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు సమ్మయ్య ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, సోషల్ మీడియా విభాగం ఫాలోజ్ శేఖరాచారి, యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం మండల అధ్యక్షుడు అన్నెపు పవన్, సుంకిశాల అనిల్, రాంపాక పరశురాములు, ఊర సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆకాంక్షను గౌరవించిన ప్రభుత్వం

### -చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడచిన, గత ప్రభుత్వం చేపట్టలేని కులగణన సర్వేను, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టాలని శాసనసభలో ఆమోదం తెలపడం, బీసీల ఆకాంక్షలను నెరవేర్చి, బీసీల మనోబావాలను గౌరవించిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం ఆయన మోత్కూర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. కులణన వలన సామాజికంగా, ఆర్థికంగా, వెనకబడిన, బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని, కులగణన సర్వే చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# రేపటి నుండి యాదాద్రి మేడారం చల్లూరు జాతర ప్రారంభం

## ఎల్లమ్మ బోనాలతో అడవి తల్లుల మేళా మొదలు

రాజాపేట ప్రభాతవార్త:




రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని యాదాద్రి మేడారం అడవి తల్లుల సమ్మక్క సారలమ్మ జాతర రేపటినుండి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎత్తైన ప్రదేశంలో ఆహ్లాద వాతావరణంలో ప్రకృతి రమణీయ కమనీయ అందాల మధ్య ఈ వన దేవతలు కొలువు తీరాయి. సమీప 11 గ్రామాల ప్రజలు జాతర ఏర్పాట్లలో తమ వంతు భాగస్వామ్యం వహించారు. ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి పరిసర గ్రామాల్లో ఇంటింటికి పోస్టర్‌లను అతికించి ప్రత్యేక వాహనాల ద్వారా మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మకు బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దపై ప్రవేశించడం, 23వ తేదీ మొక్కులు, 24వ తేదీ వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని నిర్వాహకులు చెప్పారు. పొట్టిమర్రి, ఇబ్రహీంపురం చౌరస్తాల నుండి భక్తులకు ఉచిత ఆటో వాహన సదుపాయాలను కల్పించినట్లు, ఉచిత మంచినీటి సరఫరా, ఉచిత విద్యుత్తు, వైద్యం ఏర్పాటు చేయనున్నట్లు, చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు కూడా ఉచితంగా స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. మొదటిసారిగా ప్రారంభమవుతున్న ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకవాలని, వనదేవతల ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు జాతర ప్రాంగణంకు వచ్చి దర్శనాలు చేసుకుంటున్నారని నిర్వాహకులు చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.